31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
ఆదివారం 04 జనవరి 2026 పేజీలు : 8

## మంత్రి అడ్లూరిని కలిసిన టీఎన్జీవో నాయకులు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 3 :** టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ఎస్సి ఎస్టి వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ టీఎన్జీవో ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉద్యోగుల సమస్యలు ఏమి ఉన్న తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా ప్రభుత్వం తో మాట్లాడి పరిష్కారించే విధంగా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా నాయకులు రవీందర్, రవి కుమార్, రాజేందర్, రాములు, రాజేశం, సుగుణాకర్, ప్రమోద్, శైలజ, శ్రావణి, ఆనంద్, రాజ్ కుమార్, గణేష్, పూర్ణచందర్, రాజేష్, వెంకటరమణ, రవి, ప్రశాంత్, విశాల్, సంతోష్, నరేష్, నాగరాజు, సురేఖ, రమాదేవి, జమున, నాల్గవ తరగతి ఉద్యోగుల అధ్యక్ష కార్యదర్శులు అరుణ, నారాయణ, ఉద్యోగులు పాల్గొన్నారు.



- గిరి ప్రదక్షణ మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తా...
- రాముడి, అంజన్నల సేవలో తరిస్తా..
- కొండగట్టు ఆలయ అభివృద్ధికి టీటీడీ నిధులు కేటాయించడం హార్షనీయం
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- కొండగట్టులో అంజన్నకు ప్రత్యేక పూజలు

చురకలు ప్రతినిధి, జగిత్యాల /మల్యాల, జనవరి 3: పునర్జన్మనిచ్చింది కొండ గట్టు అంజన్ననేనని, గిరి ప్రదక్షణ మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని, అంజన్న రాముడి భక్తుడని, రాముడు, అంజన్నలకు సేవా చేయడానికి ఎల్లవేళలా ముందుంటానని, కొండగట్టు ఆలయ అభివృద్ధికి టీటీడీ నిధులు కేటాయించడం హార్షనీయమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. శనివారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన -2లో

## పునర్జన్మనిచ్చింది...

# కొండగట్టు అంజన్ననే...





## రాష్ట్రపతి అవార్డు గ్రహీతకు ఎమ్మెల్యే అభినందన

**రాష్ట్రపతి అవార్డు గ్రహీతకు ఎమ్మెల్యే అభినందన**



**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 3 :** వేములవాడ రూరల్ మండలం నమిలిగుండుపల్లి గ్రామానికి చెందిన యువకుడు మణిసాయి వర్మను జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ శనివారం అభినందించారు. నమిలిగుండు పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వంగపల్లి మల్లేశం- భాగ్య దంపతుల కుమారుడైన మణిసాయి వర్మ సిఎంఆర్ కాలేజీలో బీటెక్ పూర్తి చేశారు. చదువుకున్న రోజుల్లో నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) స్వచ్ఛంద సంస్థలో చేరి, సమాజ సేవలో చేసిన అద్భుత కృషికి గుర్తింపుగా... గత కొద్ది రోజుల క్రితం ఢిల్లీలోని రాజ్ భవన్లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఆయన ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మణిసాయి వర్మ శనివారం ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ను హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే డా. సంజాయ్ కుమార్ మణిసాయివర్మను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. యువత మణిసాయి వర్మను స్ఫూర్తిగా తీసుకొని, రాష్ట్రానికి మరెన్నో అవార్డులు తేవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. రాష్ట్రపతి అవార్డు అందుకున్న మణిసాయి వర్మకు మరింత ప్రోత్సాహంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా అండగా ఉంటుందని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ తెలిపారు.

### ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు

# ఇప్పట్లో లేనట్టేనా?

**-బీసీ రిజర్వేషన్ పెంపు ప్రక్రియా, ఇతరత్ర కారణమా?**




**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జనవరి 3:** తెలంగాణ రాష్ట్రంలో ఆలస్య మైనప్పటికీ ఎట్టకేలకు గ్రామ పంచాయితీ సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతగా ముగిసి కొత్త సర్పంచ్ లుకొలువుదీరారు.గ్రామసర్పంచ్ ఎన్నికలు పూర్తికాగానే ఎంపీటీసీ, జడ్పీటీసీఎన్నికలునిర్వహిస్తారని అందరూ బావించారు. కాని ప్రభుత్వం ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ ఊసెత్తకుండా మున్సిపల్ఎన్నికలు నిర్వహించే ఏర్పాట్లకు గ్రీన్ సిగ్నల్ఇచ్చినట్లు అర్థమౌతుంది.రాష్ట్రంలోమున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లలో అధికారులు నిమగ్నంకావడమేఇందుకు ఉదాహరణ. సర్పంచ్ ఎన్నికలు రాజకీయ పార్టీలకు అతీతంగా నిర్వహించినప్పటిక అధికారపార్టీ మద్దతుదారులే అధికశాతం సర్పంచులుగా గెలుపొందినట్లు లెక్కలు చెబుతున్నా రాజకీయ పార్టీల -2లో

## పురాతన హనుమాన్ విగ్రహం యధావిధిగా ప్రతిష్ట



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్,జనవరి 3 :** మెట్‌పల్లి మండల వెల్లుల్ల గ్రామంలో ఇటీవలే పురాతన కాలం నుంచి ఉన్న హనుమాన్ విగ్రహం బయటపడగా విగ్రహంపై గ్రామస్తులు పలు అనుమానాలు వ్యక్తం చేయడంతో శనివారం ఎస్ఐ కిరణ్ కుమార్ పోలీస్ సిబ్బందితో కలసి శాంతియుతంగా వివాదాన్ని సద్దుమణిగించారు. అయితే హనుమాన్ విగ్రహాని యధావిధిగా పోలీసుల ఆధ్వర్యంలో వెలిసిన స్థలంలో తిరిగి ప్రతిష్టించగా గ్రామస్తులు ప్రత్యేక పూజలు జరిపారు.

## అన్నప్రాసన శ్రీమంతం వేడుకలు



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్,జనవరి 3 :** మెట్‌పల్లి మండలంలోని బండలింగపూర్ గ్రామాల్లో శనివారం అంగన్వాడి-2 కేంద్రాలో అన్న ప్రసన్న, శ్రీమంతం కార్యక్రమాలను అంగన్వాడి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు నూతన సర్పంచ్ లక్ష్మి చేతుల మీదగా ఆరు నెలలు పైబడిన పిల్లలకు అన్నప్రాసన చేయించి గర్భిణీలకు శ్రీమంతం జరిపారు.అనంతరం నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గ వారు అంగన్వాడీ సేవలను వారు చేసే సేవలను అభినదించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజేష్, టీచర్ భాగ్య లక్ష్మి, కార్యదర్శి భూమేశ్వర్, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు

## ఇప్పట్లో లేనట్టేనా?

**మొదటి పేజీ తరువాయి...** గుర్తులతో నిర్వహించే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం ఎందుకు సుముఖత వ్యక్తం చేయడంలేదో అర్థంకానిపరిస్థితి. పార్టీ గుర్తులుండడంతో ఫలితా లు అనుకూలంగా ఉండవేమోనన్న అనుమానమా లేక బీసీ లకు రిజర్వేషన్ పెంపు ప్రక్రియపెండింగ్ సమస్య కారణమా తెలియని పరిస్థితి.బీసీ 42శాతం రిజర్వేషన్ పెంపును కోర్టునిరాకరించడంతో సర్పంచ్ ఎన్నికల కంటే ముందుగా నిర్వహించాలనుకున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు వాయిదావేసి సర్పంచ్ ఎన్నికలను నిర్వహించిన విషయం తెలిసిం దే,రిజర్వేషన్ పెంపు ప్రక్రియ సాధ్యం కానప్పటికి ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం పోటీచేసే అవకాశం కల్పించి న్యాయం చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసిన విషయం విధితమే,కాని ఏ కారణం చేతనో అధికారపార్టీ ప్రస్తుతం ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సుముఖంగా లేదని తెలుస్తుంది.42శాతం ఇదివరకు కేటాయించిన రిజర్వేషన్లు మారే పరిస్థితి ఉండడంతో ఆశావహుల్లో నూ ఉత్కంఠ నెలకొంది.ఏది ఏమైనా ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికలు నిర్వహించిన తర్వాత ఇటీవల రద్దు చేసిన వ్యవసాయ సహకార సంఘాల ఎన్నికల ప్రక్రియ, నామినేటెడ్ పోస్టుల భర్తీ అనంతరమే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలనునిర్వహించ నున్నట్లు తెలుస్తుంది.ఎంపీపీ, జడ్పీపి, పాలకవర్గాల పదవీకాలం ముగిసి రెండేళ్లు కావస్తున్నా ఎన్నికలు నిర్వహించక పోవడం తో ఎంపీపీ, జిల్లాపరిషత్ ఛైర్మన్ పదవులను ఆశించే ఆశావహుల్లో ఎప్పుడు ఎన్నికలునిర్వహిస్తారోనన్న ఉత్కంఠ నెలకొంది.ఎంపీపీ, జడ్పీపి పాలక వర్గాలు లేక అభివృద్ధి కుంటుపడిం దని వెంటనే ఎన్నికలు నిర్వహించా లని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# నేడు హుజురాబాద్‌లో జిల్లాస్థాయి విద్యాసదస్సు

**-హాజరు కానున్న తెలంగాణ ఉద్యమ నేత ప్రొ. కోదండరాం**

**-ఉపాధ్యాయుడు "పల్కల ఈశ్వర్ రెడ్డి" అభినందన సభ**

**-నేటి సభకు తరలివస్తున్న ప్రముఖులు**

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, జనవరి 3 :** సుమారు నాలుగు దశాబ్దాల పాటు ఉపాధ్యాయునిగా పనిచేసి ఇటీవలే ఉద్యోగ విరమణ చేసిన పల్కల ఈశ్వర రెడ్డి సన్మాన సభ ఆదివారం హుజురాబాద్ సిటి సెంట్రల్ కన్వెన్షన్ హాల్ లో జరగనుంది. టీచర్స్ ఫెడరేషన్ ( డిటిఎఫ్ ) కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందన సభ తో పాటు జిల్లా స్థాయి విద్యా సదస్సును కూడా నిర్వహిస్తున్నారు. ఉదయం 10గంటలకు సభ ప్రారంభం అవుతుందని... మధ్యాహ్నం ఒంటిగంట నుండి రెండు గంటల వరకు భోజన విరామ కార్యక్రమం ముగిసిన తర్వాత రెండు నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఈశ్వర రెడ్డి దంపతు లకు అభినందన కార్యక్రమం జరుగు తుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమ నాయకులైన ప్రొఫెసర్ కోదండరాం హాజరు కానున్నారు.డిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం సోమయ్య,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి లింగారెడ్డి,జన సాహితీ కన్వీనర్ ఆవునూరి సమ్మయ్య,ఎంఈఓ భూపతి శ్రీనివాస్, హుజురాబాద్ బాలికల పాఠశాలకు చెందిన జిహెచ్ఎం 2 బి తిరుమల,హుజురాబాద్ మునిసిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య, సీనియర్ న్యాయవాది ముక్కెర రాజు, జన సాహితి సభ్యులు రవిశంకర్ శుక్ల, తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా ఉపాధ్యక్షులైన వేల్పుల రత్నం,డిటిఎఫ్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి బి రమేష్ తదితరులు ఉదయం జరిగే విద్య సదస్సు కార్యక్రమంలో పాల్గొంటారని నిర్వాహకులు వెల్లడించారు. డిటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఏభూషి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి చకినాల రామ్మోహన్, అధ్యాపక జ్వాల ప్రధాన సంపాదకులు డాక్టర్ ఎం గంగాధర, డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ముఖ్య నాయకులు వి రాజిరెడ్డి,బి శ్యామ్,ఏ శ్రీనివాసరెడ్డి, కవ్వ లక్ష్మారెడ్డి, కే నారాయణ రెడ్డి,ఎం రఘు శంకర్ రెడ్డి,కె చంద్రమౌళి,ఏ సంజీవ రెడ్డి,డి ఏసురెడ్డి,తూముల తిరుపతి,ఎం సదానందం తదితరులు ఈశ్వర్ రెడ్డి అభినందన సభలో పాల్గొంటారని నిర్వాహకులు వెల్లడించారు.ఈశ్వర్ రెడ్డి ప్రస్థానమిదే..శంకరపట్నం మండలం గద్దపాకకు చెందిన పలకల ఈశ్వర్ రెడ్డి హుజురాబాద్ లో స్థిరపడ్డారు.నాలుగు దశాబ్దాలకు పైగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగారు. డిసెంబర్ 31న హుజురాబాద్ జెడ్ పి హెచ్ ఎస్ లో ఉద్యోగ విరమణ చేసారు. స్పెషల్ టీచర్ గా,ఎస్‌జిటిగా,స్కూల్ అసిస్టెంట్ గా (సోషల్) అనేక హోదాలలో 42 సంవత్సరాల పాటు విద్యారంగంలో సేవలందించారు. 1984లో స్పెషల్ టీచర్ గా రామడుగు మండలం అంతర్గాం ప్రైమరీ స్కూలులో తన ఉపాధ్యాయ వృత్తిని ప్రారంభించారు. అనంతరం 1985లో ఎస్ జి టి గా రెగ్యులరైజ్ పొంది పిఎస్ గుంపుల (ఓదెల మండలం) పాఠశాలలో చేరారు. 1986లో ఆనాటి ఏపీటీఎఫ్ లో ప్రాథమిక సభ్యులుగా చేరి ఉపాధ్యాయ ఉద్యమంలో క్రియాశీలక పాత్రకు శ్రీకారం చుట్టారు. 1987లో ఓదెల మండల కార్యదర్శిగా.. 1989లో అక్కడే ఉపాధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం శంకరపట్నం మండలానికి బదిలీ అయి 1991- 95 మధ్యకాలంలో మండల ప్రధాన కార్య దర్శిగా..1995లో రాష్ట్ర కౌన్సిలర్ గా పనిచేసారు. 1999 ఫిబ్రవరిలో డిటిఎఫ్ ఆవిర్భావం తర్వాత కరీంనగర్ జిల్లా కమిటీలో కార్యదర్శిగా, హుజురాబాద్ జోన్ కన్వీనర్ గా సేవలందించారు. 2005 నుండి జిల్లా ఉపాధ్యక్షులుగా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. దాదాపు 16 సంవత్సరాల పాటు హుజురాబాద్ జోన్ కన్వీనర్ గా అలుపెరుగని కృషి చేశారు. 2016లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిటిఎఫ్ అధ్యక్ష పదవి ఆయనకు లభించడం గమనార్హం. జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా తిరిగి అక్టోబర్ 2016 లో విభజిత కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా ఈశ్వర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. 2019లో రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా, 2022 సెప్టెంబర్ నుండి మొన్నటి వరకు డిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ గా సమర్థవంతంగా సేవలందించారు. ఉపాధ్యాయుడిగా విద్యార్థులకు పాఠాలు బోధిస్తూనే.. మరోవైపు ఉపాధ్యాయ ఉద్యమాలలో చురుకుగా కొనసాగిన అయన విద్యా పరిరక్షణ ఉద్యమాలలోనూ... ప్రత్యేక తెలంగాణ కోసం కొనసాగిన ఉద్యమాలలోనూ... ఇతర సామాజిక కార్యక్రమాలలో అవిశ్రాంతంగా పాల్గొని గుర్తింపు తెచ్చుకున్నారు. ఏపీటీఎఫ్ లోను.. డిటి ఎఫ్ లోను ఏ స్థాయిలో పనిచేసినా ఆ పదవులకు "పల్కల" వన్నె తెచ్చారన్నారు

# పునర్జన్మనిచ్చింది కొండగట్టు..

**మొదటి పేజీ తరువాయి...** చేయడానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాగా ఆయనకు జెఎన్టియు హెలిప్యాడ్ వద్ద తెలంగాణ ప్రభుత్వం నుండి రాష్ట్ర సంక్షేమ శాఖ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ ఉన్నతాధికారులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. హెలిపాడ్ నుండి అంజన్న ఆలయానికి చేరుకున్న ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కొండగట్టు అంజన్న ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న పవన్ కళ్యాణ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను ఆలయ అర్చకులు ఆశీర్వదించి, స్వామివారి శేష వస్త్రంతో సన్మానించి తీర్థప్రసాదాలు అందించారు. పూజా కార్యక్రమాల అనంతరం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొండగట్టు అంజన్న ఆలయ అభివృద్ధికి టీటీడీ నిధులు కేటాయించడం పట్ల టిటిడి చైర్మన్, బోర్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు పునర్జన్మనిచ్చింది కొండగట్టు అంజన్ననేనని, ఆంజనేయస్వామి శ్రీ రాముడికి భక్తుడని, తాను కూడా శ్రీరామునికి భక్తుడని, శ్రీరాముడు అంజన్నకు సేవ చేయడానికి ఎల్లవేళలా ముందుంటానన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తనకు చిన్ననాటి నుండి స్నేహితుడేనని, ఆయనతో కలిసి అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం సంతోషకరమన్నారు. భక్తుల గిరి ప్రదక్షణకు కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వ నిధులతోనైనా, తన సొంత నిధులతోనైనా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆలయంలో టిటిడి ఆధ్వర్యంలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆయన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ప్రభుత్వ ఉన్నత అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ పుణ్యక్షేత్రాల్లో ప్రధానమైన కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయానికి ఏపి ఉప ముఖ్యమంత్రి వచ్చి 35.19 కోట్లతో దీక్ష విరమణ మండపం మరియు 96 గదుల వసతి సముదాయానికి టిటిడి నిధులు అందివ్వడం కృతజ్ఞతలు తెలిపారు. కొండగట్టు ఆంజనేయ స్వామి అలయం అభివృద్ధి చేయడంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నారని తెలిపారు. కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంకు వచ్చే దీక్ష నిరమణ, దర్శనం కొరకు వచ్చే భక్తుల కొరకు గదుల వసతి సముదాయానికి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని భవిష్యత్తులో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ద్వారా నిధులు కేటాయించి కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం తిరుమల తిరుపతి దేవస్థానం లాగా అభివృద్ధి చేస్తామని పునరుద్ఘాటించారు. 35.19 కోట్లతో దీక్ష విరమణ మండపం మరియు 96 గదుల వసతి సముదాయానికి టిటిడి నిధులు సమకూర్చడానికి తోడ్పడిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం మాట్లాడుతూ కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంకు ఏపి డిప్యూటీ సిఎం సహకారంతో 35.19 కోట్లతో దీక్ష విరమణ మండపం మరియు 96 గదుల వసతి సముదాయానికి టిటిడి నిధులు అందివ్వడం కృత్షతలు తెలిపారు. కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం అభివృద్ధిలో పాలు పంచుకున్న ఏపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కు కొండగట్టు ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఉండాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే గా ప్రభుత్వం నుండి నిధులు తెచ్చి మరింత ఆలయం అభివృద్ధి చేయడంలో తన వంతు కృషి చేస్తానని తెలిపారు. శంకుస్థాపన అనంతరం భక్తులకు, అభిమానులకు అభివాదం చేస్తూ జేఎన్టీయూ వద్ద నిర్వహించనున్న పార్టీ కార్యకర్తల సమావేశానికి వెళ్లారు. ఏపీ శాసన మండలి విప్ పిడుగు హరిప్రసాద్, టీటీడీ బోర్డు మెంబర్లు బి.ఆనందసాయి, బి.మహేందర్ రెడ్డి, టీటీడీ ఎల్.ఎ.పీ. చైర్మన్ ఎస్.శంకర్ గౌడ్, ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పాల్గొన్నారు.

**కొండగట్టులో పవన్ కళ్యాణ్‌కు తప్పిన పెను ప్రమాదం.....**

అభిమానులకు అభివాదం చేస్తుండగా మధ్యలో వచ్చిన విద్యుత్ తీగలు.ఏపి డిప్యూటి సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు పెను ప్రమాదం తప్పింది. శనివారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టులో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేయడానికి రాగా, ఆయన ను చూడటానికి భారీ అభిమానులు కొండగట్టుకు తరలివచ్చారు. పూజల అనంతరం ఆలయం బయటకు వచ్చిన పవన్ కళ్యాణ్ తన అభిమానులకు అభివాదం చేయడానికి కారు టాప్ పైకి ఎక్కారు. అభిమానులకు అభివాదం చేస్తున్న క్రమంలో విద్యుత్ తీగలు మధ్యలోకి రావడంతో చూసిన పవన్ కళ్యాణ్ కారుపై పడుకొని ముందుకు సాగి విద్యుత్ తీగలతో తప్పించుకోవ డంతో పెను ప్రమాదం తప్పింది.

# సాగు నీటికోసం గంగనాల ఆయాకట్టు రైతుల ధర్నా

**-రైతుల ధర్నాసదర్ మాట్ బ్యారేజీని ముట్టడించిన గంగనాల ఆయాకట్టు రైతులు**

**-ఇరిగేషన్ ఎఇ కవితకు వినతిపత్రం సమర్పించిన రైతులు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (03) :** సదర్ మాట్ బ్యారేజీ నుండి గంగనాల కు నిటిని విడుదల చేయ్యాలని శనివారం గంగనాల ఆయకట్టు రైతులు జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం,మల్లపూర్ మండల అయాకట్టు సదర్ మాటు బ్యారేజీ వద్ద రైతులు ధర్నా చేశారు. వేములకుర్తి గ్రామ శివారులో గోదావరి నది పైన ఉన్న గంగనాల అయాకట్టుకు సాగునీరు లేక ఇక్కట్లు పడుతున్నమని కోరుతు గ్రామఅభివృద్ధి కమిటీల అధ్వార్యంలో ఇబ్రహింపట్నం మండలం వేములకుర్తి,యామపూర్,ఫకిర్ కోండ పూర్,మల్లపూర్ మండలం లోని నడికుట ,మెగిలిపెట్,ఓబులాపూర్,సంఘెం శ్రీరాంపుర్,దామరాస్‌పల్లి గ్రామల వరకు సుమారు 5 వేల ఎకరాల కు సాగునీరు అందుతుంది.ఖరీఫ్ సీజన్లో ఎగువన భారీ వర్షాలతో గోదావరి నదికి నీటి ప్రవాహం పెరిగి గంగనాలా అయకట్టుకు వర్షాకాలం పంట సక్రమంగా వచ్చిందని,రబీ సీజన్‌లో ఎగువన ఉన్న సదర్ మార్ట్ బ్యారేజీ నీటి ఆపివేయడంతో దిగువకు నీరు రాకపోవటంతో రెండు మండలాల్లోని వేల ఎకరాల భుములు పంటలు వేయక పడేతులుగా ఉన్నాయని,వంట వేసేందుకు రైతంగం దుక్కుదని నారు పోసే పరిస్థితిలో ఇలా నీరు వదలక పోవడంతో తీవ్ర ఇక్కట్లు పడుతున్నా మని గ్రామాల గ్రామ అభివృద్ధి కమిటీ రైతు కమిటీల పక్షాన ఇరిగేషన్ ఎఇ కవితకు వినతి పత్రాన్ని సమర్పించారు. వెంటనే నీటిని విడుదల చేసి రైతన్న ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఆయా గ్రామాల రైతులు, అభివృద్ధి కమిటీ సభ్యులు,నాయకులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండపల్లిలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**చురకలు విలేకరి ఎండపల్లి జనవరి 03 :** ఎండపల్లి మండల కేంద్రంలోని స్థానిక ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే 195వ జయంతిని వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు,మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ ఆధ్వర్యంలో మహిళా ప్రజాప్రతినిధులను సన్మానించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ,మహిళా విద్యకు జీవితాన్ని అంకితం చేసిన సావిత్రిబాయి పూలే ఆశించిన మహిళా సాధికారత నేడు ఆచరణలోకి వచ్చిందని తెలిపారు. మహిళ చదువుతో కుటుంబంతో పాటు గ్రామం కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని అన్నారు.అనంతరం గ్రామ సర్పంచి మారం సునీత రెడ్డి మాట్లాడుతూ....దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే మహిళా విద్యకు బాటలు వేసిన మహనీయురాలని అన్నారు.కుల, లింగ భేదాలు లేకుండా విద్య ప్రతి ఒక్కరికీ అందాలనే లక్ష్యంతో ఆమె చేసిన పోరాటం నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.సావిత్రిబాయి పూలే ఆలోచనలు ఆచరణలో పెట్టినప్పుడే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని,ముఖ్యంగా బాలికల విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు.తమ పాలనా కాలంలో పాఠశాల విద్యకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి,విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి అవసరమైన సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.కార్యక్రమంలో భాగంగా



విద్యార్థులు సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను ఉపన్యాస రూపంలో వివరించారు.అలాగే డ్రాయింగ్, ఉపన్యాస పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. సావిత్రిబాయి పూలే జీవితం విద్యార్థులకు ఆదర్శప్రాయమని ప్రధానోపాధ్యాయులు వివరించారు.ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యా యులు,మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ, గ్రామ సర్పంచి మారం సునీత రెడ్డి,ఉపసర్పంచ్ దాసరి కళ్యాణి, వార్డు సభ్యులు,పాఠశాల ఉపాధ్యా యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామకమిటీ నియామకం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (03) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని డబ్బా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం జిల్లా అధ్యక్షులు బీరం రాజేష్ , ఇబ్రహీంపట్నం మండల ప్రెసిడెంట్ నల్లూరు సాగర్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉపాధ్యక్షులను కమిటీని నియమించారు. డబ్బా గ్రామం యూత్అధ్యక్షులుగా బైండ్ల విశాల్, ఉపాధ్యక్షులుగా పుప్పాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కమిటీ వేయగా యూత్ కోఆర్డినేటర్ నేమూరి శ్రీధర్ , యూత్ సెక్రెటరీ దుద్దులశ్రీనివాస్ యూత్ జనరల్ సెక్రటరీ జరుపుల సలాం నాయక్, రాసూరి గంగాధర్ లను నియమించి వారికి నియామక పత్రాలను అందజేసిన కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పెంట ప్రణయ్, మండల అధ్యక్షులు సాగర్ అందజేయడం జరిగింది నియమాకానికి సహకరించిన కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు, కొమిరెడ్డి కరంచంద్ విజయ్ ఆజాద్ ,కల్వకుంట్ల సుజిత్ రావు లకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డబ్బా గ్రామ ఉపసర్పంచ్ కాంగ్రెస్ నాయకులు రాపెల్లి మహేష్ ,తాజా మాజీ ఎంపీటీసీ దేశెట్టి శాంతా జీవన్,తేలు రమేష్, విడిసి చైర్మన్ జానా శంకర్, బొజ్జ నరేందర్, పాలెపు అనిల్, నరేష్ ,వీపుల్ ,అజయ్ ,రాజేష్, రమేష్ ,రాకేష్ ,వెంకటేష్, శ్రీనివాస్, చింటూ, కిషన్, కాంగ్రెస్ కార్యకర్తలు యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెస్టారెంట్లు టిఫిన్ సెంటర్లలో

# తనిఖీలు జరిమానాలు



**చురకలు ప్రతినిధి, కోరుట్ల జనవరి 03 :** కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల మేరకు పట్టణంలోని రెస్టారెంట్లు హోటళ్లు టిఫిన్ సెంటర్లు ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో మున్సి పల్ అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించారు తనిఖీల సందర్భంగా పరిశుభ్రత పాటించని సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను వినియోగి స్తున్న యజమానులకు జరిమానాలు విధించారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ పట్టణంలోని స్వీట్ హోమ్స్ బేకరీలు హోటళ్లు రెస్టారెంట్లు నిర్వహించే యజమానులు తప్పనిసరిగా పరిశు భ్రతను పాటించాలని సూచించారు నాణ్యమైన పరిశుభ్రమైన తాజా ఆహా రాన్ని మాత్రమే ప్రజలకు విక్రయిం చాలని ఆహార భద్రతకు సంబంధించిన నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా అనుసరించాలని తెలిపారుఅలాగే సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని హెచ్చరించారు నిబంధనలు ఉల్లంఘించినట్లయితే క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి భారీ జరిమానాలు విధించడంతో పాటు చట్ట ప్రకారం కఠినచర్యలు తీసుకుం టామని స్పష్టం చేశారుఈ తనిఖీల్లో సానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ ఇంచార్జ్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్ రికార్డ్ అసిస్టెంట్ జగదీష్,వార్డ్ ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిగా నరేంధర్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (03) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల వైద్యాధికారిగా డాక్టర్ టి.నరేంధర్ శనివారం భాధ్యతలను స్వికరించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రనీకీ రెండవ డాక్టర్ గా నరేంధర్ రావడం తో సిబ్బంది సాదరంగా ఆహ్వానించారు.ఈకార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రి బాయి పూలె జయంతి వేడుకలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (03) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని డబ్బా,వేములకుర్తి, ఇబ్రహీంపట్నం తదితర గ్రామలలో ప్రభుత్వ పాఠశాలలో శనివారం సావిత్రి బాయిపూలె జయంతి 195 వేడుకలు నిర్వహించారు.ఈసందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు తనుగుల రమేష్,గంగమణి మాట్లాడు డుతు సావిత్రి బాయిపూలె జనవరి 3- 1831 లో మహారాష్ట్ర లోని నైగాన్ గ్రామంలో జన్మించారని,భారతదేశం లో మహిళా విద్య కు పునాది వేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలని సామజిక సంస్కర్త, విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆమె చేసిన పోరాటాన్ని ఈ సందర్బంగా విధ్యర్దులకు సుచించారు. ఈ కార్యక్రమం లో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ లింగం పల్లి లక్ష్మి,మగ్గిడి భావని, ఉపాధ్యాయులు అల్లకట్టు సత్యనారాయణ,చిలుముల రాజేష్,ఆడెపు నరేష్, అల్లాడి హరి ప్రసాద్, బొల్లు శంకర్, గైని జ్యోతి,వేముల మౌనిక,అంగన్వాడీ టీచర్ లు కుమారం మాదవి ,సుందరగిరి గంగామణి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓను సన్మానించిన నాయకులు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (03) :** జగిత్యాల జిల్లా ఇబ్రహిం పట్నం మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయం లో శనివారం ఇబ్రహింపట్నం ఎంపిడిఓ సిహెచ్ గణేష్‌ను ఫక్ కోండపుర్ సర్పంచ్ తోట రమేష్, కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు సింగని మారుతిలు శాలువ తో సన్మానించారు.ఈకార్యక్రమంలో కార్యలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల ఉపసర్పంచ్‌ల పోరం అధ్యక్షుడిగా సాగర్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (03) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల ఉప సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు.మండలం లోని ఆయా గ్రామాల ఉప సర్పంచులు సమావేశమై మండల ఉప సర్పంచుల ఫోరాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా రెబ్బస్ సాగర్‌ను ఏకగ్రీవం ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్య వర్గ సభ్యులను శాలువాలతో సన్మానించారు. గ్రామస్తుల సహకారంతో గ్రామాల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని ఉప సర్పంచులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి రమేష్, మారుపాక సురేష్,రాపెల్లీ మహేష్,మాలవత్ వసంత్ రావు, దామెర లవణ్య,గుంటి పుప్ప,భీంకర్ అఖిల్, ముక్కెర సతిష్,తెడ్డు రాజరెడ్డి, బర్మా మల్లయ్య, పందిరి నర్సయ్య,మాట శ్రీలత,బజన్నోలశ్రీధర్‌తదితరులు పాల్గొన్నారు.

# సీతారామాలయంలో ధనుర్మాస పూజలు

**రామ కిష్టయ్య సంగన భట్ల**



సనాతన సాంప్రదాయాల సిరియైన గోదావరీ తీరస్థ ధర్మపురి క్షేత్రంలో నెల రోజుల పాటు నిర్వహిస్తున్న ధనుర్మాసోత్సవ వేడుకలు గోదావరి నదీ తీరాన వెలసిన శ్రీసీతారామాలయంలో ఘనంగా జరుగుతున్నాయి. దక్షిణాభి ముఖియై ప్రవహిస్తు, విశేష ప్రాధాన్యను సంతరించుకున్న పరమ పావనియైన గోదావరినదీ తీరాన వెలసిన క్షేత్రంలోని అతి ప్రాచీన రామాలయంలో అను నిత్యం ఉదయాత్పూర్వం ఆలయ అర్చకులు తాడూరి రఘునాథ శర్మ ఆధ్వర్యంలో వేదవిదులైన పండితులచే ప్రాత:కాల ధనుర్మాస ప్రత్యేక పూజాదులు నిర్వహిస్తుండగా, గోదావరి లో సుప్రభాత స్నానాలు ఆచ రించిన భక్తజనం దైవ దర్శనాలు చేసుకుని, ధనుర్మాసోత్సవ పూజలలో పాల్గొంటున్నారు.ధనుర్మాసోత్సవాలలో భాగంగా అర్చకులు తాడూరి రఘునాథ శర్మ శర్మ,తాడూరి బలరామశర్మ, వేదపండితులు కొరిడె విశ్వనాథ శర్మ, కొరిడెశంకర్ శర్మ,కాకేరి గోపాల్ శర్మ, పాలెపు దత్తాత్రిశర్మ తదితరులు శనివారం ప్రత్యేక అవధారయ యుక్త ధనుర్మాస పూజలు నిర్వహించగా, అధిక సంఖ్యాకులైన భక్తులు పాల్గొన్నారు.ఆబాల గోపాలాన్ని అలరించిన తిరుప్పావై ప్రవచనంశ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో శని వారం రాత్రి నిర్వహించిన తిరుప్పావై ప్రవచనం ఆబాల గోపాలాన్నీ అలరించింది.దేవస్థాన ఉప ప్రధానార్చకులు,సంస్కృతాంధ్ర కవి పండితులు నేరేళ్ళ శ్రీనివాసాచార్య,ధర్మపురి క్షేత్రంలో నిర్వహిస్తున్న ధనుర్మాసోత్సవాల సందర్భంగా రాత్రి నిర్వ హించిన ధార్మిక కార్యక్రమంలో తిరుప్పావై సంబంధిత పాశురం గురించి వివరించారు.శ్రీవిల్లి పుత్తూరును రేపల్లెగా,చెలికత్తెలను గోపికలుగా, వటపత్రశాయిని శ్రీకృష్ణునిగా భావించి తాను గోపిక వేషధారాణియై గోదాదేవి, గోపికలను ఆహ్వానించి,భాగవత గోష్ఠిని ఇష్ట పడే గోపికను లేపిన ఘట్టాన్ని వివరించారు.భగవద్గుణ అనుసంధానముగా సోదా హరణంగా,దృశ్య కావ్యమూ,ధ్వని కావ్యమూ అయిన తిరుప్పావై గ్రంథస్థ విషయాలను శ్రీనివాసాచార్య వివరించారు.గోదావరిలో భక్తుల స్నానాలుధర్మపురి క్షేత్రానికి సుదూర ప్రాంతాలనుండి భక్తులు తరలివచ్చారు.సాంప్రదాయాచరణాసక్తులైన భక్తులు,స్థానికులు ఈసందర్భంగా పవిత్ర గోదావరి నదిలో సుప్రభాత మంగళ స్నానాలు ఆచరించి, వేద పండి తులు,నదీ పురోహితులచే మహా సంకల్పాదులను చెప్పించుకుని, జప, తపో,ధ్యాన,దాన,ధర్మాది సత్కర్మలను ఆచరించారు.నదీమతల్లిని అర్చించారు. ముత్తయిదువలు వాయనాలను సమర్పించుకున్నారు. వేలాది మంది భక్తుల రాకతో గోదావరి భక్తజన సమ్మర్దమైంది.భక్తిపాశ్యం అంబరాన్ని చుంబించింది.గోదావరి నదీ స్నానాలు ఆచరించిన భక్తులు,దేవాలయాల ముందు దైవదర్శ నార్థం బారులు తీరారు. శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానాంతర్గత ప్రధానాలయాలలో ఆలయాల సంప్రోక్షణాది సాంప్రదాయక విధులను నిర్వహించి, ధనుర్మాస ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు.

# మహిళా లోకానికే ఆదర్శం సావిత్రీబాయి పూలే

**-మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్**



**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 3 :** మహిళా లోకానికే సావిత్రీ బాయి పూలే ఆదర్శమని మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో సావిత్రీబాయి ఫూలే జయంతిని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించగా ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం అధ్యాపకులను సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికే వన్నె తేవడమే కాకుండా గొప్ప రచయిత,సంఘ సంస్కర్త,అట్టడుగు వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన మాతృమూర్తి సావిత్రీబాయి పూలే అని మాజీ మున్సిపల్ ఛైర్పర్సస్ అడువాల జ్యోతి లక్ష్మణ్ కొనియాడారు.స్త్రీ అభ్యుదయవాది, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన వీరవనిత సావిత్రీబాయి పూలే పోరాట స్ఫూర్తిని ప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, మాజీ కౌన్సిలర్ మేక పద్మావతీ పవన్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా తహశీల్దార్ రాజమనోహర్ రెడ్డి



**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 3 :** ప్రజా తహశీల్దార్ గా రాజమనోహర్ రెడ్డి పేరొందారని టీ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా సీనియర్ సిటీజేన్స్ సమావేశ మందిరంలో 2025 డిసెంబర్ 31న జన్నారంలో తహశీల్దార్ గా పదవి విరమణ పొందిన జగిత్యాల నివాసి రాజ మనోహర్ రెడ్డిని టీ పెన్షనర్స్, సీనియర్ సిటీజేన్స్ జిల్లా సంఘాలు ఆత్మీయ సన్మాన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా జగిత్యాల అర్బన్ తహశీల్దార్ రామ్ మోహన్, రూరల్ తహశీల్దార్ వరందన్ లు మాట్లాడుతూ రాజ్ మనోహర్ రెడ్డి తన పదవీకాలంలో ప్రజలకు సత్వర సేవలు అందించి ఉన్నతాధికారుల అభినందనలు పొందారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పెన్షనర్స్ ప్రధాన కార్యదర్శి పి.సి. హన్మంత రెడ్డి, సీనియర్ సిటీకేన్స్ జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, డిప్యూటీ తహశీల్దార్ అరుణ్ కుమార్, ఎం.డి. యాకూబ్, అశోక్ రావు, ప్రకాష్ రావు, ఎమ్.డి. ఎక్బాల్, నాయిని సంజీవ్ రావు, సింగం గంగాధర్, వేముల దేవరాజం, ప్రసాద్, బుచ్చిబాబు, బాలయ్య, గంగారాం, శ్రీమంజరి, సీనియర్ సిటీజేన్స్, సెన్షనర్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం



**చురకలు విలేకరి,మెట్పల్లి, జనవరి 3 :** పట్టణంలోని వెల్లుల్ల రోడ్డులో గల వెంకటేశ్వర స్వామి ఆలయం ముందు శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.లయన్స్ క్లబ్ సభ్యులు బెజ్జారపు కొండ స్వామి దంపతుల పెళ్లిరోజు పురస్కరించుకొని వారి సహకారంతో అన్నప్రసాదం చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ సెకండ్ డిస్ట్రిక్ ఉపాధ్యక్షులు గుంటుక ప్రకాష్ ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాస్ సౌభాగ్యంతో క్లబ్ అత్యధిక సేవలు చేస్తుందని కొనియాడారు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈరోజు నుండి తొమ్మిది రోజుల పాటు వివిధ ప్రాంతాల్లో అన్న ప్రసాదము ప్రభుత్వ స్కూళ్లలో పండ్ల పంపిణీ కార్యక్రమం,ఆలయాల్లో అల్పాహార కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మహాజన్ నరసింహులు, ఇల్లెందుల శ్రీనివాస్, ప్రోహార్ తుకారాం, దొంతుల ఆంజనేయులు, దొంతుల పనస్, తదితరులు పాల్గొన్నారు.

## అంజన్న ఆలయంలో అన్నప్రసాద వితరణ

**-దాతలకు సన్మానం**



**చురకలు, విలేఖరి,వెల్గటూర్ జనవరి 03 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం శ్రీ రామ భక్తఆంజనేయస్వామి ఆలయంలో శనివారం పౌర్ణమి పర్వదినం పురస్కరించుకొని నోముల జలజ వెంకటరెడ్డి దంపతులు భక్తులకు అన్న ప్రసాద వితరణకార్యక్రమాన్నినిర్వహించారు.పౌర్ణమి సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలోశ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం అన్న ప్రసాద దాతలను ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మేరుగు నరేష్ గౌడ్ శాలువాతో సన్మానించి స్వామివారి చిత్ర పటాన్ని బహుకరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేరుగు మురళీగౌడ్, గుమ్ముల వెంకటేష్,మూగల సతీష్,రంగు అజయ్, మేరుగు ప్రవీణ్,పందిరి వెంకటేష్,మేరుగు రంజిత్, ఆలయ పూజారి వకుళాభరణం నరసింహ స్వామి తదితర భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**చురకలు విలేకరి ఎండపల్లి జనవరి 03 :** సావిత్రిబాయి పూలే195వ జయంతి వేడుకలు ఎండపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామంలో స్కూల్లో విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా గవర్నమెంట్ ప్లీడర్ కరీంనగర్ కోర్టు జనగామ నరేష్ హాజరై,వారు మాట్లాడుతూ దేశంలో మొదటి మహిళగా ఉపాధ్యాయురాలుగా విద్యను అందించిన చదువుల తల్లి సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వెలగటూర్ మండల అధ్యక్షుడు చెన్న కుమారస్వామి,ఉప సర్పంచ్ తనుగుల విజయ్,హెడ్మాస్టర్ మల్లికార్జున్ ఉపాధ్యాయులు లచ్చయ్య రవీందర్ సంపత్ వనిత అడ్వకేట్ లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జగ్గాసాగర్‌లో కొండస్వామి గిరి ప్రదక్షిణ



**చురకలు విలేకరి,మెట్పల్లి రూరల్,జనవరి 3 :** మెట్పల్లి మండల జగ్గాసాగర్ గ్రామంలో కొండస్వామి ఆలయంలో గిరి ప్రదక్షిణ కార్యక్రమం శనివారం భక్తులు ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు.పౌర్ణమి పురస్కరించుకోని నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గోవిందా...గోవిందా... నామస్మరణతో పాటు భజనలు, కీర్తనలు చేస్తూ కొండస్వామి గిరి చుట్టూ ప్రదక్షిణలు చేశారు.ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా ఆలయం అంత ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేశారు.భక్తులు కొండస్వామి ఆశీస్సులు పొందడంతో కార్యక్రమం విజయవంతమైందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ నాయకుల ముందస్తు అరెస్ట్

**చురకలు క్రైమ్ ప్రతినిధి:కరీంనగర్ ,జనవరి 3 :**

శనివారం ఆటో సంఘాల రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాద్లో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమము ఉన్నందున హైదరాబాద్ వెళ్లకుండా ఎక్కడికక్కడే కరీంనగర్ పట్టణ జిల్లాలోని మండల ఆటో సంఘాల నాయకులను ముందస్తుగా నిన్న రాత్రి 11 గంటలకు అరెస్టు చేయడం జరిగినది.కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ప్రకటించిన హామీలను రెండు సంవత్సరాలు గడిచిన అమలుపరచకపోగా వారిచ్చిన హామీలనే అమలుపరచమని ఆటో సంఘాల తరఫున పలుమార్లు విన్నపించుకున్న పట్టించుకున్న పాపాన పోలేదు.ఆటో డ్రైవర్ల జీవితాలు ఉచిత






బస్సు ద్వారా కుటుంబ పోషణ భారమై ఎన్నో కుటుంబాలు ఆత్మ ధైర్యాన్ని కోల్పోయి దాదాపు 100 కుటుంబాల పైన ఆత్మహత్యలు చేసుకున్నారు అట్టి కుటుంబాలను కనీసం స్థానిక నాయకులు పరామర్శించకుండా సంవత్సరానికి ఆటో డ్రైవర్ 12 వేల రూపాయలు ఇస్తామని సంక్షేమ బోర్డు ఏర్పడి చేస్తామని ఉచిత బీమా ఐదు లక్షల నుండి పది లక్షలకు పెచ్చుతామని ఆటో చార్జీలు పెంచుతామని వాగ్దానాలు చేసి అట్టి వాగ్దానాలను తుంగలో తొక్కినారు కనీసం ఆటో డ్రైవర్ల పక్షాన ఈరోజు వరకు కూడా స్పందించడం లేదని ఇకనైనా ఆటో డ్రైవర్ల కుటుంబలను ఆలోచి మీరు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచండి మా కుటుంబాలు వీధిన పడకుండా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగినది రాష్ట్ర ముఖ్యమంత్రి,మెన్ఫెస్టో ప్రణాళిక సభ్యులు మంత్రి,శ్రీధర్ బాబు, రవాణాశాఖమంత్రి పొన్నం ప్రభాకర్‌లు స్పందించి తగు చర్యలు తీసుకొని ఆటోడ్రైవర్ కుటుంబాలను ఆదు కోవాలని విజ్ఞప్తి చేశారు.అరెస్ట్ అయిన వారిలో కరీంనగర్ పట్టణ అధ్యక్షులు మద్దెల రాజేందర్ నరసింహానాయక్ ఆంజనేయులు నెల్లి పెద్దన్న వాజోద్దీన్ సుభాష్ పరుశ రాములు కిషోర్ శ్రీనివాస్ గౌడ్ ఇస్తారు రవీందర్ గౌడ్ రమేష్ శ్రీనివాస్ మల్లేశం రాజేశం మహేష్ రాజు వెంకటేష్ మరియు అడ్డాల అధ్యక్షులు ఉన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు ఎంఐఎం రె"ఢీ"

**-కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా శ్రమించాలి**

**-ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్**

**-64వ డివిజన్లో అట్టహాసంగా పార్టీ కార్యాలయం ప్రారంభం**



**చురకలు ప్రతినిధి,కరీంనగర్ ,జనవరి 3 :** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీని కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బలోపేతం చేశామని, ముఖ్యంగా కరీంనగర్ నగర పాలక సంస్థపై ఎంఐఎం జెండా ఎగురవేస్తామని, ఆపార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు నగరంలోని న్యూ ముకరంపురలో 64వ డివిజన్ పార్టీ కార్యాలయాన్ని గులాం అహ్మద్ ప్రారంభించారు. అజీముల్లా ఖాన్, మహమ్మద్ అక్బర్ ఆధ్వర్యంలో ఎంఐఎంలో పలువురు యువకులు, డివిజన్ పెద్దలు స్వచ్ఛందంగా ఎంఐఎం పార్టీలో చేరారు. చేరిన వారికి ఎంఐఎం కండువా వేసి గులాం అహ్మద్ సాధారంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికలే లక్ష్యంగా పార్టీని బలోపేతం చేయాలని కోరారు. స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం, ఏరాజకీయ పార్టీతో పొత్తు పెట్టు కోకుండా,ఎక్కువ స్థానాల్లో పోటీ చేయ బోతుందని ప్రకటించారు. కరీంనగర్ లో 20డివిజన్లలో గెలిచి తాము సత్తా చాటుతామన్నారు. గడచిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు, ఓటములను నిర్ణయించే శక్తిగా ఎదిగిన ఎంఐఎం పార్టీ, రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా, 15 కార్పొరేటర్లు గెలిపిస్తే, 2028 అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ నుంచి అభ్యర్థిని ఎంఐఎం నుంచి బరిలో ఉంచుతామని తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ చెప్పిన మాటను గుర్తు చేశారు. ఎంఐఎంలో చేరిన వారు టికెట్ ఆశించి రావద్దని పార్టీని బలోపేతం చేయడంతో పాటు, పేద ప్రజల సేవే లక్ష్యంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కృషి చేయాలని, పార్టీలో చేరినటువంటి నాయకులకు హితబోధ చేశారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్‌ను,64వ డివిజన్ నాయకులు ఆత్మీయంగా సన్మానించారు.ఈకార్యక్ర మంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, నాయకులు బర్కత్ అలీ, హాఫీజ్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, ఆతిన,ఇబ్రహీం,అఖీల్ ఫిరోజ్, శర్ఫుద్దీన్ ,అజర్ దబీర్,మాజిద్ హుస్సేన్,అంజద్ ఖాన్ అసదుల్లా బేగ్,అజీముల్లా ఖాన్ మహమ్మద్ అక్బర్,డివిజన్ పెద్దలు పాల్గొన్నారు.

# మహిళా రక్షణకే షీ టీమ్‌లు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 3 :**

మహిళల రక్షణకే షీ టీం లో పనిచేస్తున్నాయని ఎస్సై లావణ్య అన్నారు.రామగుండం సి.పి ఆదేశాల మేరకు,పెద్దపెల్లి షీ టీమ్ వారు, మంథని లోని గవర్నమెంట్ డీగ్రీ కాలేజీ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం ఇంచార్జ్ ఎస్సై లావణ్య మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్, అనగా డ్రగ్స్ మరియు చెడు అలవాట్లకు అబ్బాయిలు దూరంగా ఉండాలని, అమ్మాయి ల జోలికి వెళ్తే ఎలాంటి చెర్యలు




తీసుకోబడుతాయానీ తెలిపారు, ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్, స్నేహలత, మరియు , ప్రిన్సిపాల్ పర్శయ్య మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీటీడీకి 23 లక్షల విరాళం

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 3 :**



రామగిరి మండలం కలవచర్ల గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త రేండ్ల సనత్ కుమార్‌తిరుమల తిరుపతి దేవస్థానానికి 23 లక్షల విరాళం , మంథని నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకులు రేండ్ల సనత్ కుమార్ అందజేశారు.మంథని నియోజకవర్గ కల్వచెర్ల వాస్తవ్యులు ప్రముఖ యువ పారిశ్రామిక వేత్త,గిగా ఇన్ఫ్రాస్ట్రక్చర్,మంథని నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకులు రేండ్ల సనత్ కుమార్ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.అనంతరం టి టి డి చైర్మన్ బీ ఆర్ నాయుడికి ఎస్వీ ప్రాణదాత ట్రస్ట్ కి 11.5లక్షలు మరియు బర్డ్ ట్రస్ట్‌కి 11.5లక్షలు మొత్తం కలిపి 23లక్షల చెక్కుని టిటిడి చైర్మన్ క్యాంప్ కార్యాలయంలో అంద చేయడం జరిగింది.అనంతరం సనత్ కుమార్ మాట్లాడుతూ మంథని నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని స్వామివారిని కోరడం జరిగిందన్నారు.

## పెరిక కుల సంఘం ముత్తారం మండల అధ్యక్షులుగా అక్కల నారాయణ

**- నియామకపు ఉత్తర్వులు అందజేసిన జిల్లా అధ్యక్షులు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 3 :** పెరిక కుల సంఘం ముత్తారం మండల అధ్యక్షులుగా ముత్తారం మండలంలోని ఖమ్మం పల్లి గ్రామానికి చెందిన అక్కల నారాయణ నియమితులయ్యారు.ఈ మేరకు పెరిక కుల సంఘం జిల్లా అధ్యక్షుడు గోవిందుల ఆనంద్ ఆయనకు నియామకపు ఉత్తర్వులు అందజేశారు. తనను నియమించినందుకు పెరిక కుల సంఘం జిల్లా అధ్యక్షుడు గోవిందుల ఆనంద్,ఉపాధ్యక్షుడు అల్లం తిరుపతి,సోషల్ మీడియా కన్వీనర్ దొమ్మటి రాజులకు అక్కల నారాయణ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా అక్కల నారాయణ మాట్లాడుతూ పెరిక కుల సంఘ అభివృద్ధికి,కుల బాంధవులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం స్పందిస్తూ పెరిక కులస్తుల సంక్షేమం కోసం జిల్లా కమిటీ,రాష్ట్ర కమిటీ లతో కలిసి పనిచేస్తూ ముందుకు సాగుతానని చెప్పారు.

## పాత్రికేయునికి పరామర్శ



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 3 :** కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన,కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు,సీనియర్ బండ సాయి శంకర్‌ను కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఇటీవలే ప్రమాదంలో కాలు ఫ్యాక్చర్ కాగా చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించిన,కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు మెహరాజ్ అహ్మద్ ఖాన్ మరియు కమాన్ పూర్ గ్రామ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ముజహీద్ పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు.

## కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 3 :** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ని కొత్త సంవత్సరం సందర్భంగా కలవడం జరిగింది.ముఖ్యంగా ఈ కార్యక్రమంలో డిపిఓ,డీఎల్పిస్,ఎంపీఓలు మరియు పంచాయతీ కార్యదర్శులు కలిసి 2026 కొత్త సంవత్సరానికి గ్రీటింగ్స్ గౌరవ జిల్లా కలెక్టర్ కి తెలపడం జరిగింది . జిల్లా కలెక్టర్ అందరు కూడా మంచిగా వర్క్ చేసి జిల్లాకు మంచి పేరు తేవాలని అందరికీ తెలపడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో డిపిఓ వీర బుచ్చయ్య ,డి ఎల్ పి ఓ లు దేవకి దేవి, కొమురయ్య ,ఎంపీ ఓలు అనిల్ రెడ్డి ,సుదర్శన్, కిరణ్, షబ్బీర్, సౌమ్య, మౌనిక ,పవన్ ,రమేష్, సమిరెడ్డి , వేణు, సూరి, ఆరిఫ పంచాయతీ కార్యదర్శులు నిశాంత్ ,అంజద్, సంతోష్, రవి మరియు ఆపరేటర్లు అందరు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఖాదిమానే మిల్లత్‌కు అండగా తోడ్పాటునందిస్తాం

**-వితంతువులకు పెన్షన్లు, పేదలకు బ్లాకెంట్లను పంపిణీ చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**-ఖాదిమానే మిల్లత్ 2026 క్యాలెండర్ (కాలమాని) ఆవిష్కరణ**



**చురకలు ప్రతినిధి, కరీంనగర్ జనవరి 03 :** నగరంలోని ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ అయినటువంటి ఖాదిమానే మిల్లత్ కరీంనగర్‌కు అండగా ఉండి రాష్ట్ర ప్రభుత్వం తరఫున తోడ్పాటునంది స్తామని,ఖాదిమానే మిల్లత్ సంస్థ కరీంనగర్ వేదికగా కుల, మతాల కతీతంగా చేస్తున్న సేవలు అభినంద నీయమని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం నగరంలోని రాజీవ్ చౌక్‌లో గల అస్లమీ సిటీ సెంటర్ కాంప్లెక్స్‌లో ఖాది మానే మిల్లత్ కార్యాలయంలో వితంతువులకు పెన్షన్లు పేదలకు చలి బ్లాన్కెట్లను పంపిణీ చేసిన అనంతరం సంస్థ 2026క్యాలెండర్‌ను ఆవిష్కరిం చారు. ఈసందర్భంగా సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా చలికాలం పేదలకు బ్లాంకెట్లను పంపిణీ, దివంగత సమద్ నవాబ్ స్వంత డబ్బుతో, తన తల్లి పేరిట జ్ఞాపకార్ధంగా గత కొద్ది సంవత్సరాల నుండి ప్రతి ఏటా పేదలకు చలికాలం దృష్ట్యా బ్లాంకెట్ల పంపిణీ చేయడం అభినందనీయ మన్నారు.ఆయన భౌతికంగా లేకున్నా ఆయన కుమారుడు సంస్థ తరఫున బాధ్యతలు చేపట్టి నవాబ్ భాయి ఆశయ సాధనకు కృషి చేయడం సంతోషద యకమన్నారు.ఖాదిమానే మిల్లత్ సేవా సంస్థ ద్వారా పేద రోగులకు వైద్య సదుపాయం, ప్రతినెల వితంతువులకు పెన్షన్లు, నిరుపేద ఖైదీలను జైలు నుంచి విడిపించడానికి న్యాయ సహాయం,ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదివే నిరుపేద విద్యార్థులకు విద్యాపరమైన నోట్ బుక్స్,పెన్నులు, పెన్సిల్, పలకలు, బ్యాగులు వంటివి సమకూర్చడం, అనాధల అంత్రక్రియలకు ఏర్పాటు చేయడం, పేదలు తమ కాళ్లపై నిలబడి బ్రతికేలా వారి జీవనోపాధి కోసం ఉచితంగా టైలరింగ్ సెంటర్ ఏర్పాటు, పేద, మధ్యతరగతి వ్యాపారుల కోసం వడ్డీ లేని రుణాలను అందించడం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం ప్రశంస నీయమన్నారు. ఖాదిమానే మిల్లత్ కు ప్రభుత్వ పరంగా తగిన గుర్తింపును ఇచ్చి సంస్థ కార్య కలాపాలు విస్తరణ కోసం తన వంతు శక్తివంచన లేకుండా సాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో ఖాధిమానే మిల్లత్ సంస్థ అధ్యక్షుడు మహమ్మద్ అంజదుల్లా బేగ్, ఫసి, ఖురేషి, సమద్ నవాబ్ కుమారులు, అబ్దుల్ అహద్ నవీద్, అబ్దుల్ అలీం నవాజ్, సోదరులు సలీం సాజిద్, సాలార్ వాజిద్, ఆఫ్రిది తదితరులు పాల్గొన్నారు.

# యూరియా యాప్‌తో రైతుల తిప్పలు

**-సాంకేతిక సమస్యలు, యాప్ వాడడంపై అవగాహన లేకపోవడం**

**-స్మార్ట్‌ఫోన్‌లు లేకపోవడం**

**-సర్వర్లు సరిగ్గా పని చేయకపోవడం**

**-వయసు పైబడిన రైతుల వేలిముద్రలు పడకపోవడం**

**- వ్యవసాయ శాఖ అధికారులు యాప్ వాడకంపై శిక్షణ ఇవ్వకపోవడం**



**చురకలు,విలేఖరి,ముస్తాబాద్,జనవరి 03 :** యూరియా యాప్ (ఫర్టిలైజర్ యాప్) వల్ల తెలంగాణ రైతులు యూరియా కొనుగోళ్లను సులభతరం చేసే ఉద్దేశ్యంతో ప్రవేశపెట్టినప్పటికీ, సాంకేతిక సమస్యలు,యాప్ వాడడంపై అవగాహన లేకపోవడం,స్మార్ట్‌ఫోన్‌లు లేకపోవడం,యాప్‌లో సాంకేతిక లోపాలు,సైబర్ నేరగాళ్ల బెడద వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు,దీనివల్ల సమయం వృథా అవుతోందని,సరైన సమాచారం దొరకడం లేదని ఫిర్యాదు చేస్తున్నారు.

**స్మార్ట్‌ఫోన్లు లేకపోవడం...**

గ్రామీణ ప్రాంతాల్లోని చాలా మంది చిన్న,సన్నకారు రైతుల వద్ద ఇప్పటికీ స్మార్ట్‌ఫోన్లు లేవు. కేవలం సాధారణ (కీప్యాడ్) ఫోన్లు మాత్రమే ఉండటంతో యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకోవడం వారికి సాధ్యపడటం లేదు.సాంకేతిక పరిజ్ఞానం తక్కువగా ఉండటం... ఫోన్ ఉన్నప్పటికీ,యాప్‌ను ఎలా డౌన్‌లోడ్ చేయాలి,రిజిస్ట్రేషన్ ఎలా చేసుకోవాలి మరియు ఆర్డర్ ఎలా ఇవ్వాలో తెలియక రైతులు ఇబ్బంది పడుతున్నారు.ఇది వారిని ఇతరుల సహాయం కోరేలా చేస్తోంది.సర్వర్ మరియు నెట్‌వర్క్ సమస్యలు...గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సిగ్నల్ బలహీనంగా ఉండటం వల్ల యాప్ సరిగ్గా పనిచేయదు. సర్వర్ మొరాయించినప్పుడు గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోంది.

**వేలిముద్రల సమస్య (ఈ- కేవైసీ)**

ఎరువుల కొనుగోలు సమయంలో ఈ-పోస్ (ఈ- పిఓఎస్) యంత్రాల్లో వేలిముద్రలు పడకపోవడం పెద్ద సమస్యగా మారింది. వయసు పైబడిన రైతులకు లేదా కాయకష్టం చేసే రైతులకు వేలిముద్రలు అరిగిపోవడం వల్ల యాప్‌లో డేటా సరిపోలడం లేదు.

**స్టాక్ లభ్యతపై స్పష్టత లేకపోవడం...**

యాప్‌లో స్టాక్ ఉన్నట్లు చూపించినా, క్షేత్రస్థాయిలో డీలర్ల వద్దకు వెళ్లేసరికి యూరియా అందుబాటులో ఉండకపోవడం వల్ల రైతులు సమయం ,డబ్బు వృథా చేసుకుంటున్నారు. అవగాహన కల్పించడం..రైతులకు దీనిపై అవగాహన కల్పించడానికి మరియు సమస్యలను పరిష్కరించడానికి వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో శిక్షణ ఇవ్వాల్సిన రైతులు కోరుతున్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 03 :** సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల(కో-ఏజి ) ఎన్ ఎస్ఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జన్మదిన సందర్భంగా స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరిగింది150 వ నిత్య పతాకావిష్కరణ- కమటం రామానుజమ్మఈరోజు కళాశాలలో 150వ పతాకావిష్కరణ కమటం రామానుజమ్మ ఆవిష్కరించారు. ఈ రామానుజమ్మ అథ్లెటిక్స్ కరాటే యోగ తదితర రంగాల్లో ప్రావీణ్యత గడిచి అనేక జాతీయ అంతర్జాతీయ అవార్డులు తీసుకున్న వనిత.ఈ రోజు కళాశాలలో సావిత్రిబాయి పూలే జన్మదిన సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల అలంకరణ చేసి,కళాశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఇందులో కళాశాల ప్రిన్సిపాల్ గా నాగ శరణ్య ధ్రూజ-శ్రీశ్రీ తన పాత్రను అద్భుతంగా నిర్వహించారు .అదేవిధంగా మిగతా విద్యార్థులు అంతా తమ తమ సబ్జెక్టులో వారి నైపుణ్యాన్ని చూపించారు. విద్యార్థులు అధ్యాపకులుగా ఉండి బోధిస్తున్న సమయంలో కళాశాల అధ్యాపకులు వారిని పర్యవేక్షించి ఉత్తమంగా చెప్పిన విద్యార్థులకు బహుమతులను అందించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కే విజయ రఘునందన్, చీూా పోగ్రామ్ ఆఫీసర్ సామల వివేకానంద్, అధ్యాపకులు,కేదారేశ్వర,శ్రీదర్.బి వెంకటేశం. . కనకయ్య.చంద్రమౌళి.ఆంజనేయులు. అరుంధతి.విజయ.సురేష్.శశిధర్,చంద్రశేఖర్ ..రాజశేఖర్ శ్రీనివాస్. రాజయ్య .సరోజ. తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి పీర్ పహాని దర్గా ఉరుసు ఉత్సవాలు

**-ముస్తాబైన దర్గా**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 3 :** రామగిరి మండలంలోని బేగంపేట గుట్టపై గల సయ్యదినా పీర్ పహాడీ బాబా దర్గా ఉరుసు ఉత్సవాలు ఆదివారం నుండి ప్రారంభం కానున్నాయి.దీనికిగాను నిర్వాహకులు ఏర్పాట్లను పూర్తి చేశారు. ఆదివారం రాత్రి స్వామివారికి బేగంపేట, వరంగల్,సిర్పూర్ కాగజ్నగర్, కమాన్ పూర్,పెద్దపల్లి, గోదావరిఖని తదితర ప్రాంతాల నుండి గంధం తీసుకువచ్చి స్వామివారికి సమర్పిస్తారు.ఈ ఉర్సు ఉత్సవాలకు ఉమ్మడి కరీంనగర్, వరంగల్,ఆదిలాబాద్‌తోపాటు మహారాష్ట్ర ప్రాంతాల నుండి భక్తులు హాజరవుతారు . భక్తుల సౌకర్యార్థం ఇప్పటికే విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. తాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. బేగంపేట గ్రామంలో నుండి సందళ్ (గంధం) అశ్వంపై తీసుక వచ్చి సమర్పిస్తారు. సోమవారం రోజున జాతర కొనసాగు తుందని నిర్వాహకులు తెలిపారు. ప్రతి సంవత్సరం హిజ్రీ ప్రకారంగా రజబ్ నెల 14వ తేదీన ఈ ఉత్సవ ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

# ఆరోగ్యం కోసం యోగ సాధన చేయాలి

**-పర్యావరణ ప్రేమికుడు యోగ గురువు దుంపెన రమేష్**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 03 :** ఆరోగ్యంగా కోసం ప్రతి వ్యక్తి యోగ చేయాలని పర్యావరణ ప్రేమికుడు,యోగా గురువు దుంపెన రమేష్ అన్నారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో విద్యార్థులకు శనివారం యోగ క్లాసులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి పర్యావరణాన్ని కాపాడాలని, తమ తమ పుట్టినరోజు సందర్భంగా ఒక మొక్కను నాటి దానిని చంటి పిల్లాల సంరంక్షించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య హైస్కూల్ ప్రిన్సిపాల్ రాజిరెడ్డి అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# టిజిటిఏ జిల్లా నూతన అధ్యక్షురాలు తహసిల్దార్ సుజాతకు సన్మానం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 03 :** తెలంగాణ తహసిల్దార్ అసోసియేషన్ (టిజిటిఏ) జిల్లా అధ్యక్షురాలుగా శుక్రవారం నూతనంగా ఎన్నుకోబడిన తహసిల్దార్ సుజాతను ఎఏంసి చైర్మన్ షేక్ సాబేరా బేగం గౌస్ శాలువాలతో శనివారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్యాప దేవయ్య యాదవ్,షకీల్ బాయి తహసీల్దార్ సుజాతకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా తహసీల్దార్ సుజాతకు డీలర్ల సంఘం నూతన సంవత్సర శుభా కాంక్షలు తెల్పారు.మండల రేషన్ డీలర్ల ప్రెసిడెంట్ అందే చెంద్రయ్య, ఉపాధ్యాక్షులు మెహమ్మద్ బాబా,ప్రధాన కార్యదర్శి ముక్క శంకర్,కోశాధికారి జవాజీ రాజు,మండల కార్యవర్గ సభ్యులు దుర్గయ్య, శ్రీనివాస్,కిషన్, రాములు, జెరిన,వైష్ణవి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు,అదే విదంగా టిజిటిఏ అధ్యక్షురాలుగా నియామకం అయినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

**చురకలు విలేకరి, ధర్మపురి, జనవరి 3 :**
ధర్మపురి మండలం లోని కమలాపూర్ గ్రామం లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళ ఉపాధ్యాయినిలు మ్యాన సునీత, భోజనపు శ్రీలత, అంగన్వాడీ ఉపాధ్యాయులు తోడేటి సంపూర్ణ, చెన్నోజి వెంకటమ్మ లకు కమలాపూర్, నాగారం సర్పంచ్ కుమ్మరి తిరుపతి, చిలుముల లక్ష్మణ్‌లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమలపూర్ సర్పంచ్ కుమ్మరి తిరుపతి



మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే లింగ వివక్ష, కుల అసమానతలపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని కోరారు. నాగారం సర్పంచ్ చిలుముల లక్ష్మణ్ మాట్లాడుతూ సాంఘిక సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపు కోవాలని ప్రజా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని గుర్తుకు చేస్తూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా పాఠశాలలో ఏలాంటి అవసరం ఉన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి సహాయ సహకారాలు అందించడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎదులమహేష్, ఉపాధ్యాయులు మ్యాన పవన్ కుమార్,నూనావత్ రాజేష్,మ్యాన సునీత,మాదాసు సూర్య తేజ వార్డ్ సభ్యులు నేరేళ్ల రమేష్ గౌడ్, ఒడ్డేటి శంకర్,దిటి లక్ష్మణ్ నాయకులు ఒడ్డేటి నరేష్,ఉయ్యాల వెంకటేష్, భోజనపు శ్రీలత గర్వందుల సంజన, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఓటర్ల జాబితాలో తప్పులను సవరించాలి

**చురకలు విలేకరి,జగిత్యాల, జనవరి 3 :** మున్సిపల్ ఓటర్ల జాబితాలో తప్పులను సవరించాలని కోరుతూ భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసిఎస్ రాజు ఆధ్వర్యంలో నాయకులు ఆర్డీవో కార్యాలయ ఏవోకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలు నేపథ్యంలో మున్సిపల్ అధికారులు రూపొందించిన ఓటరు జాబితా తప్పుల



తడకగా ఉందని, అధికారుల తప్పిదంతో ఆరు కిలోమీటర్ల దూరంలో గ్రామంలో ఉండాల్సిన ఓటర్లు పట్టణంలోకి వచ్చారన్నారు. 50 వార్డుల్లో సగానికిపైగా జాబితా తప్పుల తడకగా ఉందని, ఓటరు జాబితాను సవరించి ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అక్కినపల్లి కాశీనాథం, పుప్పాల సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి, సింగం గంగాధర్, చిట్ల గంగాధర్, వేముల దేవరాజం, ఎడమల వెంకట్రెడ్డి, నాయిని సంజీవ్ రావు, రాజేశ్వర్రావు, నరేందర్, కృష్ణ, గంగారాం, బాలన్న, బుజంగం తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహింపట్నం సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా బస్కర్ రెడ్డి

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (03) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులుగా అమ్మక్కపేట సర్పంచ్ కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం ఇబ్రహీంపట్నంలో అయా గ్రామాల సర్పంచ్ లు సమావేశం నిర్వహించి ఫోరమ్ అధ్యక్షులుగా అమ్మకపెట్ సర్పంచ్ భాస్కర్ రెడ్డిని, ఉపాధ్యక్షులుగా



వేములకుర్తి సర్పంచ్ తరి రామానుజం లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాల్ని అభివృద్ధి చేసే క్రమంలో సర్పంచ్ లు ఎదురు కుంటున్న సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానని అన్నారు. ఈ సమావేశం లో వర్షకొండ సర్పంచ్ పొనకంటి వెంకటి, తిమ్మాపూర్ సర్పంచ్ బాస శ్రావణ్, ఎర్దండి సర్పంచ్ కల్లెడ గంగాధర్, గోధూర్ సర్పంచ్ బండి రాజేష్, కోమటి కొండాపూర్ సర్పంచ్ కోప్పెల్ల పద్మజ, ఎర్రపూర్ సర్పంచ్ తొగరి రచన, కోజన్ కొత్తూరు సర్పంచ్ చల్ల రక్షిత, ఫకీర్ కొండాపూర్ సర్పంచ్ తోట రమేష్, యామపూర్ సర్పంచ్ కనక నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# నామకరణ మహోత్సవానికి హాజరైన ప్రముఖులు

**-యువనేత ఎల్వి అర్జున్ కుమార్తె నామకరణ మహోత్సవానికి హాజరైన మాజీ ఎంపీ కెప్టెన్, రిటైర్డ్ ఐజి నవీన్ చంద్ దంపతులు**

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, జనవరి 3 :** హుజురాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది, బి ఆర్ ఎస్ నేత దివంగత ఎల్వి రమణారావు కుమారుడు ఎల్వి అర్జున్ - స్నేహ దంపతుల కుమార్తె నామకరణ మహోత్సవం శనివారం స్థానిక పట్టణంలోని హుజురాబాద్ క్లబ్ లోని వి ఎల్ ఆర్ కన్వెన్షన్ లో జరిగింది. ఈ



కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరై చిన్నారిని, అర్జున్ దంపతులను ఆశీర్వదించారు. మాజీ ఎంపీ కెప్టెన్ వి. లక్ష్మీకాంతరావు దంపతులు, విశ్రాంత ఐపీఎస్ అధికారి వేముగంటి నవీన్ చంద్ దంపతులు, పివి మదన్మోహన్ రావు, అడిషనల్ డిసిపి వెంకట రమణ, ఎసిపి రమణమూర్తి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అలాగే మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య, ఎం వి ఐ కంచి వేణు, మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్, చింత శ్రీనివాస్, తోట రాజేంద్ర ప్రసాద్, చింత శ్రీనివాస్, ముక్కెర రాజు, కేతిరి శ్రీనివాస్ రెడ్డి, మహాకళ వీరసేనారెడ్డి, లక్ష్మణమూర్తి, సాంబమూర్తి, అందె వెంకటేశ్వర్ రావు, కె. భాస్కర్ రెడ్డి, విప్లవదత్ శుక్లా, ఒంటెల రమణారెడ్డి, ఎర్రం నారాయణరెడ్డి, ఈటల రాజేందర్ వ్యక్తిగత సహాయకుడు నరేందర్, జబ్బార్, కరాటే రమేష్, ఐవి నరేష్, పందిళ్ళ రాజలింగమూర్తి, విజేందర్ శర్మ, మంచికట్ల మురళి, భిక్షపతి, అంగరక రాజేంద్ర ప్రసాద్, కేశిరెడ్డి నర్సింహా రెడ్డి, ఈదులకంటి దేవేందర్ రెడ్డి, సందీప్, తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్,జనవరి 3 :** గత ప్రభుత్వ హయాంలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా తరగతి గదుల మరమ్మత్తులు జరిపిన బిల్లులను వెంటనే విడుదల చేయాలని మాజీ సర్పంచ్ చౌట్పల్లి లావణ్య అంజయ్య అన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని ఆత్మకూర్ ఎంపీపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రమీల కు బిల్లుల గురించి పై అధికారులకు తెలిపి ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు. గత 3 సంవత్సరాల క్రితం తరగతి గదుల మరమ్మత్తులు చెప్పట్టిన బిల్లులు రాక తెచ్చిన అప్పులకు నేటికీ వడ్డీలు కట్టలేక అవస్థలు పడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయని యెడల ఈ నెల 20వ తేదీన పాఠశాల తరగతి గదులకు తాళాలు వేసి జిల్లా వ్యాప్తంగా నిరసన తెలుపుతామన్నారు.

## వెల్లుల్లలో సావిత్రిబాయి పూలే జయంతి



**చురకలు విలేకరి,మెట్‌పల్లి,జనవరి 3 :** మండలంలోని వెల్లుల్ల గ్రామంలో భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా గౌతమ్ విద్యానికేతన్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. అణగారిన కులాలకు విద్య బుద్ధులు నేర్పిన మొదటి మహిళా పంతులమ్మ మహనీయురాలు సావిత్రిబాయి పూలే వారి బోధనలు నేటి తరానికి ఎంతో ఆదర్శం ఆమె స్ఫూర్తితో దేశ ప్రజలు ముఖ్యంగా మహిళలు చైతన్యవంతులు కావాలని మెట్‌పల్లి మాజీ ఎంపీపీ తోగిటి అంజయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలకు ఆధునిక విద్య అందించాలి



**చురకలు విలేకరి,రాయికల్,జనవరి 3 :** పురుషులతో సమానంగా ఆడపిల్లలకు ఆధునిక విద్య అందించాలనే లక్ష్యంతో సావిత్రిబాయి తన జీవితాన్ని అర్పించారని ప్రధానోపాధ్యాయులు బోగ రమేష్ అన్నారు. శనివారం రాయికల్ మండలం తాట్లవాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల విద్యకు ప్రాధాన్యం కల్పించి, అణచివేతకు గురైన వర్గాలకు న్యాయం దక్కేందుకు సావిత్రిబాయి తన జీవితాన్ని త్యాగం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏనుగు శ్రీనివాస్ రెడ్డి.పి.రవీందర్, ఇ. శ్రీధర్, కె.రాజేందర్, కె.హరి ప్. ఎస్ నరేష్, జె. రాజేశంలు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన బీఎస్పీ అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 03 :** మాతా సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా జనవరి 03 తేదీని తెలంగాణ మహిళా టీచర్ డే గా ప్రకటించి గెజిట్ జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి బీఎస్పీ వీర్నపల్లి మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్ కృతజ్ఞతలు తెలిపారు. ముందు ముందు కూడా సావిత్రి బాయి పూలే జీవిత చరిత్ర ను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

# డా.రంగారావు గురుకుల పాఠశాలకు రూ. 70 వేల ఫర్నిచర్

**-ఫర్నిచర్ ఉచితంగా అందజేసిన మాజీ ప్రధాని పివి కుమారుడు పివి ప్రభాకర్ రావు**

**-కృతజ్ఞతలు తెలిపిన పాఠశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు, గ్రామస్తులు**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, జనవరి 3 :** భారతరత్న మాజీ ప్రధాని దివంగత మాజీ ప్రధాని పి.వి. స్వగ్రామం వంగరలోని డా.పి.వి. రంగారావు బాలికల గురుకుల పాఠశాల/కళాశాల సైన్స్ లాబ్స్ కు పి.వి.గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ పి.వి.ప్రభాకర్ రావు 7౦ వేల విలువైన ఫర్నిచర్ శనివారం అంద చేశారు. డిసెంబరు రెండున అయన పివి కుమార్తె ఎమ్మెల్సీ సురభి వాణి దేవి, పి.వి.సోదరుల కుమారులు పి.వి.శరత్, పి.వి.మదన్ మోహన్ తదితరులు ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో సమావేశ మయ్యారు.ఈ సందర్భంగా ఫర్నిచర్ విషయాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థులు వారి దృష్టికి తీసుకువెళ్లారు .వెంటనే స్పందించిన ఫర్నిచర్ పంపించారు.ఈ సందర్భంగా ప్రభాకర్‌రావు మాట్లాడుతూ... పి.వి. ప్రధానిగా ఉన్న సమయంలో డా.రంగారావు రాష్ట్ర విద్యా మంత్రిగా పని చేశారని, పేద విద్యార్థులకు ఉచిత విద్య సొంత గ్రామంలో అందించాలనే సంకల్పంతో గురుకుల పాఠశాల ప్రారంభించారని గుర్తు చేసారు.గత 30ఏళ్లుగా అనేక నిరుపేద విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా పాఠశాల తీర్చిదిద్దిందని గుర్తు చేశారు.ఈ పాఠశాల పూర్వ విద్యార్థులు అనేక రంగాలలో ఉన్నత స్థానాలలో కొనసాగుతున్నారని ప్రభాకర్ రావు అన్నారు. సొంత భూమిని తన సోదరుడు రంగారావు భవనాలకు అందచేసారని, ఈ గురుకుల పాఠశాల డా.రంగారావు మానస పుత్రిక అని అన్నారు. పి.వి. ఏ విధంగా పేరు సాధించారో విద్యార్థులు కష్టపడి చదువుకుని,బహుముఖ ప్రజ్ఞాశాలులుగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. పాఠశాల ప్రిన్సిపాల్ సుల్తానా, ఉపాధ్యాయిని భార్గవి మాట్లాడుతూ.. ప్రభుత్వం ద్వారా తమకు ప్రయోగశాల నిర్వహణకు పరికరాలు అందినప్పటికి పర్నిచర్ లేదని, ఈ విషయాన్ని ప్రభాకర్ రావు దృష్టికి తీసుకువెళ్లగా రూ.70 వేల విలువైన ఫర్నిచర్ అందజేశారని పేర్కొంటూ కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలకు ఫర్నిచర్ అందజేసిన ప్రభాకర్ రావుకు మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, సర్పంచ్ సృజన రమేశ్, ఉపసర్పంచ్ రమేశ్, మార్కెట్ కమిటి డైరెక్టర్ వెంకటరెడ్డి, బుచ్చిరెడ్డి, సతీష్, అశోక్, తిరుపతి రెడ్డి, లక్ష్మీకాంతరావు, చంద్రారెడ్డి, సతీష్ రెడ్డి తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

# సీపీఐ శతాబ్ది ఉత్సవ సభలను విజయవంతం చేయండి

**-ఈ నెల 10 న పెద్దపల్లిలో.. 18న ఖమ్మంలో.. ముగింపు సభలు**

**-ఖమ్మం ముగింపు సభకు 40 దేశాల ప్రతినిధులు**

**-అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావాలి పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం**




**చురకలు ప్రతినిధి, కమాన్‌పూర్, జనవరి 3 :**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) భారత గడ్డపై 100 సంవత్స రాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ముగింపు బహిరంగ సభ ఈ నెల 18న ఖమ్మంలో జరగనున్న నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఈ నెల 10న భారీ సభ ఏర్పాటు చేస్తున్నట్లు పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం తెలిపారు.కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.భారతదేశం వ్యాప్తంగా గత సంవత్సరం డిసెంబర్ 26న శతాబ్ది ఉత్సవాలు ప్రారంభమైనాయనీ నాటి నుండి సీపీఐ పండుగలా శతాబ్ది ఉత్సవాల సభను నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈనెల 18న ఖమ్మం సభతో శతాబ్ది ఉత్సవాల సభ ముగింపు చేయడం జరుగుతుందని వెల్లడించారు.ఈ ఖమ్మంలో జరిగే చివరి శతాబ్ది ఉత్సవ సభకు 40 దేశాల నుండి ప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలియజేశారు.సిపిఐ భారతదేశానికి స్వాతంత్రం కోసం పోరాటం చేసిందని, తెలంగాణ సాయుధ పోరాటం కొనసాగించిందని లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంపిణీ చేసిందన్నారు.కార్మికుల,కర్షకుల హక్కుల కోసం,పేద ప్రజల పక్షాన ఎన్నో రాజీలేని పోరాటాలను కొనసాగించిందని ఇకముందు కూడా కొనసాగిస్తుందని అన్నారు.ఖమ్మంలో జరిగే శతాబ్ది ముగింపు ఉత్సవ సభకు 5 లక్షల మంది ప్రజలు హాజరుకానున్నారని వెల్లడించారు.భారతదేశంలో జరిగే అనేక పోరాటాలకు భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం వహించిందని,నాటి స్వతంత్ర పోరాటం నుండి నేటి వరకు ప్రతి పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ పాత్ర ప్రధానంగా ఉందని వారు అన్నారు. కానీ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మూడోసారి గెలిచిన బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని జిరాంజీ అనే పేరుతో చట్టం చేసి గతంలో 90 శాతం నిధులు కేంద్రం ఇచ్చే పరిస్థితి ఉంటే నేడు దాన్ని 60 శాతానికి కుదించి మిగతా 40 శాతం రాష్ట్రమే భరించుకునే విధంగా చట్టాన్ని చేసి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం లేకుండా చేయాలనే కుట్రలు పన్నుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఏ దేశంలో కార్మికుల హక్కులను కాలరాస్తూ 44 చట్టాలు ఉంటే నాలుగు కోట్లుగా విభజించి దుర్మార్గపు పాలన చేస్తున్న మోడీ ప్రభుత్వం జిరాంజీ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా.ఆపరేషన్ కగారి పేరిట దుర్మార్గంగా నక్సల్స్‌ను ఎన్కౌంటర్ చేస్తూ ఆదివాసీలను సైతం అతి క్రూరంగా చంపుతూ ఫలానా డేట్ వరకు దేశంలో ఒక్క మావోయిస్టు కూడా లేకుండా చేస్తామని,అనంతరం అర్బన్‌నక్సల్స్ అంతం కూడా చేస్తామని బహిరంగంగా ప్రకటించడం అంటే ప్రజాస్వామ్యాన్ని ఆవహన్యం చేసినట్లు అంటూ దుయ్యబట్టారు.ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యం చేస్తూ ఎల్ ఐ సి లాంటి సంస్థల నిధులను కార్పొరేట్లకు దారతత్వం చేసి దుర్మార్గపు పాలన చేస్తున్నారని విమర్శించారు.కమ్యూనిస్టు కమ్యూనిస్టు పార్టీకి పార్టీకి గత వైభవం తీసుకురావడానికి సిపిఐ శతాబ్ది ఉత్సవాల వేదికగా జిల్లాలో ఘనంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ విలేకర్ల సమావేశంలో సిపిఐ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గౌతమ్ గోవర్ధన్,కమాన్‌పూర్ మండల కార్యదర్శి కందుకూరి రాజారత్నం, జిల్లా కమిటీ సభ్యులు ఎల్ ప్రకాష్, కల్లేపల్లి నవీన్, దాసరి రామస్వామి పాల్గొన్నారు.

# గంగారం సర్పంచ్‌ని సన్మానించిన ఆర్యవైశ్యులు



**చురకలు విలేఖరి వీణవంక జనవరి 03 :** వీణవంక మండలంలో ఇటీవల స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన గంగారం సర్పంచ్ గా గెలుపొందిన తణుకు సంధ్య సందీప్ లకు జిల్లా, మండల ఆర్య వైశ్య మహాసభ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలో ఆర్యవైశ్య కుటుంబం నుండి గెలుపొందిన ఏకైక సర్పంచి సంధ్య అని కొనియాడారు. ఆర్యవైశ్య మహాసభ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సర్పంచ్ మాట్లాడుతూ.. నాకు గెలుపుకు కోసం కృషిచేసిన జిల్లా,మండల ఆర్యవైశ్యులు కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు కన్న క్రిష్ణ,వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ రాజేష్,ఆర్య వైశ్య మహాసభ మండల అధ్యక్షులు రామిడి శ్రీనివాస్, వాసవి ,వనిత క్లబ్ సభ్యులు ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శంకరపట్నం మండల సర్పంచుల ఫోరమ్

# అధ్యక్షునిగా కె చంద్రశేఖర్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, జనవరి 3 :** శంకరపట్నం మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షునిగా కె. చంద్రశేఖర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ అధ్యక్షతన సర్పంచుల సమావేశం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షునిగా చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు అగ్గిని శ్రీలత, వడ్లకొండ వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా మరవేణి రాజయ్య, కార్యదర్శిగా ఊకంటి మాధవి, కోశాధికారిగా కొంకటి రవి, కార్యవర్గ సభ్యులుగా చింతిరెడ్డి ప్రథమ, దుర్గం సుజాత,బి కమలలను ఎన్నుకున్నారు.అలాగే ఉపసర్పంచుల ఫోరంమ్‌ను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్పంచులు ఐక్యతతో,పాలకవర్గాలను కలుపుకుని గ్రామాభివృద్ధికి కృషి చేయాలని కోరారు.సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలు ఎప్పటి కప్పుడు ప్రభుత్వం దృష్టికి, అలాగే మంత్రుల దృష్టికి తీసుకుపోతామని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కొత్త కార్యవర్గాన్ని పలువురు అభినందించారు. ఉప సర్పంచుల ఫోరమ్ అధ్యక్షునిగా గొట్టే మధు శంకరపట్నం మండలం ఉపసర్పంచుల ఫోరమ్ అధ్యక్షునిగా గొట్టే మధు, ఉపాధ్యక్షునిగా గీసిరి రణధీర్ రెడ్డి, కనకం నాగేశ్వర, ప్రధాన కార్యదర్శిగా దొంగల రమేష్, కార్యదర్శిగా దండు రాజేష్, కోశాధికారిగా శనిగరపు అంజి, సహాయ కార్యదర్శిగా ఎండిగౌస్, సభ్యులుగా చింతం రాజేష్,లింగంపల్లి కృష్ణారెడ్డి,ఆడెపు సుధాకర్ లను ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, కొట్టగట్టు ఆలయ చైర్మన్ కోరెం రాజి రెడ్డి, మహిళా నేతలు కవ్వ పద్మ, గట్టు తిరుపతి గౌడ్, మధు, యూత్ నేతలు షారుఖ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

**-హుజురాబాద్ ఏసీపీ మాధవి**



**చురకలు విలేఖరి వీణవంక జనవరి 03 :** హుజురాబాద్ ఏసీపీ మాధవి ఆధ్వర్యంలో వీణవంక మండలంలో అక్రమ ఇసుక తవ్వకాలు,రవాణాను అరికట్టేందుకు విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో భాగంగా పోతిరెడ్డిపల్లి, కొండపాక,చల్లూరు,మల్లారెడ్డి పల్లి గ్రామాల పరిధిలోని ఇసుక క్వారీలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అదే సమయంలో రహదారులపై ప్రయాణిస్తున్న నాలుగు లారీలను ఆపి తనిఖీ చేసి, వాటిలో తరలిస్తున్న ఇసుక లోడ్ అనుమతించిన పరిమితిలో ఉందో లేదో పరిశీలించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అక్రమ ఇసుక రవాణాపై పూర్తిస్థాయిలో నియంత్రణ తీసుకువచ్చేలా రెడ్డిపల్లి, చల్లూరు,కొరపల్లి, నాగారం ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు ఏసీపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏసీపీతో పాటు జమ్మికుంట సీఐ రామకృష్ణ, వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం

**చురకలు విలేఖరి వీణవంక జనవరి 03 :** వీణవంక మండల కేంద్రంలోనీ శ్రీ శివాలయంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ,వాసవి క్వీన్స్ వనిత క్లబ్ ల వీణవంక క్లబ్ నూతన కార్యవర్గ అధ్యక్షులుగా అల్లెంకి రమేశ్ ,రామిడి విజయలక్ష్మి , ప్రధాన కార్యదర్శులుగా అల్లెంకి సాంబమూర్తి,రామిడి మాధవి కోశాధికారులుగా చంద రవీందర్ ,మంచాల ఉమాదేవి ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సభ్యులు రాజేష్, బాలమోహన్ , శ్రీనివాస్, ప్రదీప్, రామిడి శ్రీనివాస్, హరిబాబు,రమేష్, తదితర పాల్గొన్నారు.